



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి - 04 సంచిక - 303 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-


## సీఎం చంద్రబాబుతో...
# కేంద్ర బృందం భేటీ

అక్షర విజేత, అమరావతి,
ఏపీలో వరద నష్టం అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందం సచివాలయానికి చేరుకుని సీఎం చంద్రబాబుతో భేటీ అయింది. రెండ్రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించింది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వరద ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించింది. వరద నష్టంపై చేపడుతోన్న ఎన్యూమరేషన్ గురించి సీఎంకు వివరించింది. ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపింది. ఏపీలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాలను కోరారు. పంట నష్టంతో పాటు భారీగా ఆస్తి నష్టం జరిగిందనే విషయాన్ని కేంద్ర బృందాలకు సీఎం వివరించారు.



## సీతారాం ఏచూరి
# మృతి తీరని లోటు



అక్షర విజేత, అమరావతి,
సీపీఎం నేత సీతారాం ఏచూరి మృతి పట్ల స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అభిప్రాయపడ్డారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి దేశ ప్రజలకు సుపరిచితులయ్యారని అన్నారు. 'నేను ఎంపీగా ఉన్నప్పుడు ఆయన నాతో సాన్నిహితంగా ఉండేవారని' అన్నారు. 'దేశంలో నీతివంతమైన పరిపాలన జరగాలని, అట్టడుగు వర్గాలలో జీవన ప్రమాణాలు పెరగాలని, దేశ అభివృద్ధి కోసం ఆలోచించే నాయకులు రాజకీయాలలోకి రావాలని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని ఎప్పుడూ చెబుతూ ఉండేవారని' అయ్యన్నపాత్రుడు గారు గుర్తు చేసుకున్నారు. 'ఆయన లేని లోటు పూడ్చలేనిదని' స్పీకర్ అభిప్రాయపడ్డారు.

## బాబుకు లేఖ రాసిన
# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అక్షర విజేత, అమరావతి,
కూటమి ప్రభుత్వం వచ్చాక పవన్ కు విజయవాడలో క్యాంపు కార్యాలయంఅయితే మంగళగిరి నివాసం నుంచే కార్యకలాపాలు సాగించాలని పవన్ నిర్ణయంవిజయవాడ క్యాంపు కార్యాలయ భవనాన్ని, ఫర్నిచర్ ను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తిఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు నేడు లేఖ రాశారు. మంగళగిరిలోని తన నివాసాన్ని ఇకపై క్యాంపు కార్యాలయంగానూ ఉపయోగించుకుంటానని వెల్లడించారు. అందుకే, విజయవాడలో కేటాయించిన క్యాంపు కార్యాలయాన్ని, ఫర్నిచర్, ఇతర సామగ్రి సహా వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని పవన్ తన లేఖలో పేర్కొన్నారు. విజయవాడలో ఎంతో విశాలమైన క్యాంపు కార్యాలయాన్ని తనకు కేటాయించడం పట్ల చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఇకపై మంగళగిరిలోని నివాసం నుంచే కార్యకలాపాలు కొనసాగించాలని నిర్ణయించుకున్నందున, విజయవాడ క్యాంపు కార్యాలయాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగిస్తున్నానని జనసేనాని వివరణ ఇచ్చారు.



## వరద సాయంకి కేంద్ర బృందం
2

## ఘోర రోడ్డు ప్రమాదం
- నలుగురు అక్కడికక్కడే దుర్మరణం





2లో

## గత ప్రభుత్వాల వైఫల్యంతోనే
# విజయవాడకు వరదలు
- వైఎస్ షర్మిల



## సర్వజన ఆస్పత్రుల్లో
# మార్పు మొదలు

- ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల విశ్వాసాన్ని కలిగించాలి
- నెల రోజులుగా అమలు చేసిన తీరుపై మంత్రి సమీక్ష



అక్షర విజేత, అమరావతి,
గత నెల రోజులుగా సర్వ జన ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపర్చడానికి చేపట్టిన చర్యలతో మార్పు మొదలయ్యిందని, ఆశించిన మేరకు పూర్తి ఫలితాల్ని సాధించడానికి, ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల విశ్వాసాన్ని కలిగించడానికి ఈ ప్రయత్నాన్ని చిత్తశుద్ధితో కొనసాగించాల్సి ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఆసుపత్రుల మెరుగైన నిర్వహణ కోసం ఆగస్టు 13న విడుదల చేసిన 30 అంశాలతో కూడిన ప్రణాళిక అమలును గత నెల రోజులుగా అమలు చేసిన తీరును మంత్రి నేడు సమీక్షించారు. మూడు గంటల పాటు సాగిన ఈ సమీక్షలో 17 ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కార్యదర్శి డాక్టర్ మంజుల, డిఎంఇ డాక్టర్ నరసింహం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సూపరింటెండెంట్లు ఇచ్చిన సమాచారం మేరకు ప్రభుత్వాసుపత్రుల నిర్వహణలో స్వాగతనీయమైన మార్పు మొదలయ్యిందని, ఈ ప్రయత్నాన్ని కొనసాగించాలని, ఆశించిన ఫలితాల్ని సాధించడంలో ఎటువంటి అలసత్వాన్ని ప్రభుత్వం అంగీకరించదని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రభుత్వాసుపత్రుల్లోని డాక్టర్లు, ఇతర సిబ్బంది కష్టించి పనిచేస్తున్నా ప్రజల్లో పూర్తి స్థాయిలో విశ్వాసం కలగడంలేదని, ఈ లోటును వీలైనంత త్వరగా పూరించాలని మంత్రి సూచించారు. సమగ్ర మార్పు కోసం గత నెలలో ప్రకటించిన 30 అంశాల ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని మంత్రి కోరారు. మంత్రిత్వ శాఖ రూపొందించిన 30 అంశాల ప్రణాళిక మేరకు ఆయా ఆసుపత్రుల్లో గత నెల రోజులుగా చేపట్టిన చర్యల్ని సూపరింటెండెంట్లు వివరించారు. తక్కువ సమయంలో ఓపీ సేవల్ని అందించడానికి అదనపు ఓపీ కౌంటర్ల నిర్వహణ, సాయంకాలం కూడా ఓపీ సేవల్ని అందించడం, రోగులు, సందర్శకుల సమాచారం కోసం సైనేజ్ బోర్డులు ఏర్పాటు, రక్త పరీక్ష మరియు ఇతర పరీక్షల ఫలితాల్ని సాయంత్రం 2-3 గంటల మధ్య అందించడం, ఆసుపత్రులకు వచ్చిన వారికి సహాయాన్ని అందించేందుకు ఫ్రంట్ డెస్క్‌ల ఏర్పాటు వంటి చర్యల్ని చేపట్టినట్లు సూపరింటెండెంట్లు మంత్రికి వివరించారు. వీటితో పాటు వివిధ పరీక్షల కోసం వాడే పనిముట్లు, యంత్రాల లభ్యత గురించి ఆడిట్ చేయించినట్లు, ఆసుపత్రుల ప్రాంగణాల్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత నెల రోజులుగా చేపట్టిన చర్యలతో

2లో

### సర్వజన ఆస్పత్రుల్లో

# మార్పు మొదలు

ఓపీ సేవలు అందుకున్న వారి సంఖ్య పెరిగినట్లు వారు తెలిపారు. రోగులు, వారి సహాయకుల నుంచి ఫిర్యాదులు అందుకునేందుకు ప్రతి విభాగంలోనూ ఫిర్యాదుల పె÷-టటెలను ఏర్పాటు చేయడంతో పాటు వారి నుంచి సేవల లభ్యతపై అభిప్రాయాల్ని తెలుసుకున్నట్లు కూడా వారు వివరించారు. రోగులకు అందించే డైట్ నాణ్యతపై నిఘా పెంచడంతో మంచి ఫలితాలు వస్తున్నట్లు కూడా వారు వివరించారు. 30 అంశాల కార్యాచరణ ప్రణాళిక మేరకు మొదటి మూడు నెలల్లో చేపట్టాల్సిన చర్యలపై పూర్తిగా దృష్టిని కేంద్రీకరించి సత్ఫలితాలను సాధించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూపరింటెండెంట్లను కోరారు. నేటి సమీక్షా సమావేశంలో వారు వివరించిన ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిర్ధారించేందుకు ప్రత్యేక విజిలెన్స్ బృందాల్ని పంపిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యాచరణ ప్రణాళిక ప్రాధాన్యత దృష్ట్యా ప్రతి నెలా తాము సమీక్షిస్తామని కూడా మంత్రి చెప్పారు. కొంత మంది సూపరింటెండెంట్లు అందించిన సమాచారాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ డ్యాష్ బోర్డులో పరిశీలించి నిర్ధారించుకున్నారు. ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరు 104 కొన్ని చోట్ల సరిగా పనిచేయడం లేదని అందిన సమాచారాన్ని, మంత్రి స్వయంగా ఆ నంబరుకు ఫోన్ చేసి నిర్ధారించుకుని , ఆ లోపాన్ని వెంటనే సరిదిద్దాలని మంత్రిత్వ శాఖ అధికారుల్ని మంత్రి ఆదేశించారు. కొంతమంది సూపరింటెండెంట్లు అందించిన సమాచారం నిక్కచ్చిగా లేదని ఎత్తిచూపారు. ఈ సమావేశంలో పలువురు సూపరింటెండెంట్లు ప్రతిపాదించిన వీల్ చైర్లు, స్ట్రెచర్లు, ఇతర పరికరాలు, సిబ్బంది అవసరాల్ని పరిశీలించి వాటి లభ్యత కోసం తగు చర్యల్ని చేపట్టాలని మంత్రిత్వ శాఖ అధికారుల్ని సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. రోగాల బారిన పడి ఎంతో ఆశతో, నమ్మకంతో ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు పూర్తి సంతృప్త స్థాయిలో సేవల్ని అందించే లక్ష్యంతో ఆసుపత్రుల నిర్వహణ జరగాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు సూచించారు. 30 అంశాల ప్రణాళిక అమలును ప్రతి వారం సమీక్షించుకుని ప్రభుత్వం, ప్రజలు ఆశిస్తున్న మార్పు కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే మంజూరు

## చంద్రగిరి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**తిరుపతి,** తిరుపతి జిల్లాలో గురువారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చంద్రగిరి మండలం భాకరాపేట కనుమ రహదారిలో ఓ కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. కలకడ నుంచి చెన్నైకి టమాటా లోడుతో వెళ్తున్న కంటైనర్ లారీ అదుపు తప్పి కారు, బైక్‌ను ఢీకొట్టింది. కంటైనర్ కారుపై పడిపోగా నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి గాయాలు కాగా.. వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. కారులోని యువకుడు కంటైనర్ కింద చిక్కుకోగా.. తనను కాపాడాలంటూ వేడుకున్న దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టించాయి.

### గత ప్రభుత్వాల వైఫల్యంతోనే

## విజయవాడకు వరదలు

**అక్షర విజేత, అమరావతి,**
తెలుగుదేశం, వైసీపీ ప్రభుత్వాల వైఫల్యం కారణంగానే విజయవాడకు వరదలు వచ్చాయని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. బుడమేరు వాగు గురించి అటు జగన్, ఇటు చంద్రబాబు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాకినాడలోని ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆమె పరామర్శించి రైతులకు ధైర్యం చెప్పారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జలయజ్ఞం పేరిట 42 ప్రాజెక్టులను చేపట్టగా నేటికి 32 పనులు పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్ ఐదేళ్లపాటు అధికారంలో ఉన్నా వాటిని పట్టించుకోలేదని, కనీసం ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేశారని ఆరోపించారు. ఏలేరు ఆధునికరణ జరగకపోవడం, పూడిక తియ్యకపోవడం వల్లే ఇంతటి విపత్తు ఏర్పడిందన్నారు.రైతులు అప్పులు చేసి పంట వేసి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. జగన్ ఏలేరు ఆధునికరణను చేయకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేల బదులు రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సహాయం చేయడంలో మేటి బి వి రాజు విద్యాసంస్థలు...

- నిరంతర విద్యా సాయం.. నేడు వరద సహాయం..
- రూ. 25 లక్షల చెక్కు జిల్లా కలెక్టర్ అందజేత
- ముఖ్యమంత్రి సహాయ నిధికి జిల్లా నుండి రూ 47.88,500 జిల్లా కలెక్టర్ నాగరాణి



**అక్షరవిజేత,భీమవరం :**
సంపాదించడం ఎంత ముఖ్యమో సమాజ సేవ పై దాతృత్వం కలిగి ఉండడం అంతే ముఖ్యమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నాడు. బి వి రాజు విద్యాసంస్థల చైర్మన్ కెవి విష్ణు రాజు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యముత్రి సహాయ నిధికి రూ25 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ నాగరాణికి ఇందజేశారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ బివి రాజు విద్యాసంస్థలలో లక్షలాదిమంది విద్యను అభ్యసించి ప్రయోజకులు కావడానికి ఆనాడు బి వి రాజు ముందు చూపుతో గొప్ప దాతృత్వం కలిగి ఉండటం కారణమని, దీని గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నుండి నేది వరకు 13 మంది దాతలు. రూ 47,88,500లు వరద బాధితులకు ఆర్థిక సహాయం ఎంతో అభినందనీయమని అన్నాడు. దాతలు పెద్ద ఎత్తున వరద బాధితులకు వివిధ ఆహారం పదార్థాలను అందజేసి జిల్లా దాతృత్వంలో మొదటి స్థానంలో నిలిచార న్నారు . 4.08 లక్షల ఆహార పొట్లాలు, 8 లక్షల వోటర్ బా టిల్స్ 110 లక్షల వాటర్ ప్యాకెట్లు, 9,500 బన్నులు, 21,400 దుస్తులు, 183 బిస్కెట్ ప్యాకెట్లు 25 కేజీల రైస్ బ్యాగ్స్ 700 అందజే యడంజరిగిందన్నారు. బీ వి రాజు విద్యాసంస్థల చైర్మన్ కె.వి .విష్ణురాజు మాట్లాడుతూ విజయవాడ వరదలను చూసి తాను చలించిపోయానని వరద బాధితులకు ప్రభుత్వం నిరంతరం సాయం చేస్తున్న మా వంతు సాయంగా ఎంతో కొంత చేయాలని నిర్ణయిం చుకుని రూ. 25 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగింధన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వరద సాయం కేంద్ర బృందం

- వరద బురద శుభ్రంలో ఫైరిరజన్ల ఉపయోగం భేష్
- ఇది అద్భుతమైన ఆలోచన
- ఆరోగ్య సంరక్షణ చర్యలు బాగున్నాయి
- కేంద్ర వైద్య బృందం సంతృప్తి
- వ్యాధులు ప్రబలకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి
- వైద్య ఆరోగ్యశాఖాధికారులతో ముగిసిన కేంద్ర బృందం భేటీ

**అక్షర విజేత, అమరావతి,**
వరద ముంపు ప్రాంతాల్లో వీధులు, కాలనీలు, ఇళ్లలో వచ్చిపడ్డ బురదను శుభ్రం చేయడానికి రిరజన్లు ఉపయోగించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి రావడం అద్భుతమని కేంద్ర వైద్య బృందం ప్రశంసించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం పంపిన వైద్య బృందం పర్యటిస్తోంది. కేంద్ర ప్రభుత్వంలో వివిధ వైద్య ఆరోగ్య విభాగాల్లో నిష్ణాతులైన ఆరు మంది ప్రత్యేక వైద్యుల బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం వ్యాధులు ప్రబలకుండా చేపడుతున్న చర్యలు, హెల్త్ వర్కర్ల ఆరోగ్య సంరక్షణకు, ప్రజారోగ్య పరిరక్షణకు అవలంభిస్తున్న పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అనంతరం సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబుతో భేటీ అయింది. ఈ సందర్భంగా కేంద్ర వైద్య బృందంలోని వైద్యులు తాము క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అంశాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్యశాఖ చేపడుతున్న చర్యలు, అవలంభిస్తున్నవిధానాలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పింది. వదర ప్రభావిత ప్రాంతాల్లో బురదలో కూరుకుపోయిన ప్రాంతాలను ౣ÷రిరజన్లు ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయడం చూసి కేంద్ర బృందం ఆశ్చర్యపోయింది. ఇది ఒక వినూత్నమైన అద్భుతమైన ఆలోచన అని రాష్ట్ర ప్రభుత్వాన్నిప్రశంసించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటు రోగాలు ప్రబలకుండా ప్రస్తుతం చేపడుతున్న పద్ధతకుకు అదనంగా మరికొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేంద్ర వైద్య బృందం సూచించింది. ఈ బృందంలో నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్‌లో సంస్థలో ఎంటమాలజీ విభాగ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ చంద్ర, మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ఎం.రాజేంద్రప్రసాద్, డాక్ర్ స్మితా సింఘాల్, డాక్టర్ సత్యనారాయణన్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వరుణ్ వి.గైకీలున్నారు.

### రాష్ట్రానికి జగన్ విఘ్నాలు తొలగాలి అభివృద్ధి మెరవాలి గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో

# పాల్గొన్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్







**అక్షరవిజేత. నంద్యాల :**
రాష్ట్రానికి సాధ్యమైనంత త్వరగా జగన్ రెడ్డి విఘ్నాలు తొలగి అభివృద్ధిలో పరుగులు తీయాలని ఆ వినాయకుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు . నంద్యాల స్థానిక గాంధీ చౌక్ నందు ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జనోత్సవ కమిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . అంతకుముందు భవనాసి జువెలర్స్ వారు అతిథులను ఘనంగా సన్మానించుకోవడం జరిగిందిఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవ నిమజ్జనోత్సవ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు అలాగే 74 ఏళ్ల వయసులోనూ రాష్ట్రం అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలు తీర్చడం కోసం నవయువకుడిగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరింత శక్తిసామర్థ్యాలు ఇవ్వాలని ఆ గణపయ్యను వేడుకుంటున్నామన్నారు . నంద్యాల స్థానిక గాంధీ చౌక్ నందు ఏర్పాటు చేసిన వినాయక వరసగా రావడంతో వారికి జ్ఞాపకనుఅందజేయడం జరిగింది అంతేకాకుండా మళ్లొచ్చే ఉత్సవాల నాటికి ముఖ్యమంత్రి తలపెట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా ముందు కు సాగాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నామన్నారు నంద్యాల నియోజకవర్గం ప్రజలకు ఏ లోటు రాకుండా చూడాలని, రైతులకు మంచి దిగుబడులు, యువతకు మంచి అవకాశాలను అందించాలనికోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు తులసి రెడ్డి గోపిశెట్టి నరసింహారావు రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి అశ్విని కుమార్ గురురాజ విద్యాసంస్థల అధినేత దస్తగిరి రెడ్డి గంగిశెట్టి విజయకుమార్ చింతకాయల సుధాకర్ ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధంశెట్టి రాజారామ్ మామిడి నాగరాజు కుమార్ హైగ్రీవ చారి గోవిందు నాయుడు కామిని మల్లికార్జున చలం బాబు సానిపల్లె సుదర్శన్ రెడ్డి బాచం నాగేశ్వర్ రెడ్డి రంగా పినాకపాణి యక్కిల్లి సుబ్బారావు ఆర్ల వెంకటస్వామివెంకటేశ్వరరావు సెవెన్ హిల్స్ మారుతి కుమార్ చందా చంద్రమోహన్ చింత సుదర్శన్ రెడ్డి కౌన్సిలర్ కందే శ్యామ్ సుందర్ లాల్ అడగాళ్ళ కృష్ణమూర్తి అవ్వరు గిరినాథ్ తాళంకి ప్రవీణ్ కుమార్ గోపి ముక్కమల్ల వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ స్థలంలో అక్రమ వాణిజ్య సముదాయం నిర్మాణం నిలుపుదల

**అక్షర విజేత అరకులోయ.**
అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యాటక కేంద్రమైన అరకులోయ పట్టణంలో పశుసంవర్ధక శాఖకు చెందిన స్థలంలో ప్రధాన రహదారి కానుకొని నిర్మాణం జరుగుతున్న అక్రమ వాణిజ్య భవన నిర్మాణ సముదాయాన్ని అరకులోయ శాసనసభ్యులు రాగం మత్యాలింగం నిలిపివేశారు. అరకు లోయ పాడేరు ప్రధాన రహదారిలో తాసిల్దార్ కార్యాలయానికి ఎదురుగా పశుసంవర్ధక శాఖ స్థలంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ తో పాటు మరికొంతమంది సభ్యులు వానిజ్య భవన సముదాయాన్ని నిర్మాణం చేపట్టారు. గతంలో కలెక్టర్గా ఉన్న సుమిత్ కుమార్ గాంధీ కొంతమంది ఫిర్యాదుల మేరకు ఈ వాణిజ్య భవన సముదాయ నిర్మాణాన్ని నిలిపివేశారు. మళ్లీ కొద్ది నెలల తర్వాత ప్రభుత్వ మారడంతో పెదలాబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేది దాసు బాబు, ఇతర సభ్యులు నిర్మాణాన్ని తిరిగి కొనసాగిస్తుండడంతో సమాచారం తెలుసుకున్న అరకులోయ శాసనసభ్యులు వాణిజ్య భవన సముదాయ నిర్మాణం స్థలం వద్దకు చేరుకొని రెవెన్యూ అధికారులకు సమాచారం అందజేశారు. తక్షణమే అక్కడకు చేరుకున్న రెవెన్యూ అధికారులు కూడా మత్స్యరాజు, కళ్యాణ్ ఇతర సిబ్బంది తక్షణమే అక్రమ వాణిజ్య భవన సముదాయ నిర్మాణ పనులను నిలిపివేశారు. అంతేకాకుండా అక్కడ ఉన్న భవన నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్లు కూడా రెవిన్యూ కార్యాలయానికి తరలించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతోనే



పనులు నిలిపివేస్తున్నామని అధికారులు స్పష్టం చేశారు.

## ఎస్ఆర్ కెఆర్ పూర్వ విద్యార్థి అప్పలరాజుకు యంగ్ ఎంటర్ప్రెన్యూర్ అవార్డు...

**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం ఎస్ఆర్ కేఆర్ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి ఎస్ఎల్ వి గ్రూప్ సీఈఓ అండ్ అండ్ డైరెక్టర్ వేగేశ్న అప్పల నరసింహరాజు కి టైమ్స్ గ్రూప్ యంగ్ ఎంటర్ప్రెన్యూర్ ఇన్ రియల్ ఎస్టేట్ అవార్డు ప్రధానం చేసిన సందర్భంగా కళాశాలలో అప్పలరాజును కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు సత్కరించారు. కళాశాల డైరెక్టర్ జగపతిరాజు మాట్లాడుతూ భారత దేశంలో సివిల్ ఇంజనీరింగ్ కు భవిష్యత్తు ఉందని, సివిల్ ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు మంచి ఎంటర్ప్రెన్యూర్స్ గా అనేక రంగాల్లో ఉన్నత



స్థానాల్లోకి వెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. తమ కళాశాల నుండి సివిల్ ఇంజనీరింగ్ పట్టా పొందిన అప్పలరాజు రియల్ ఎస్టేట్ రంగంలో రాష్ట్రంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సాధించినప్పటికీ కళాశాలపై ఉన్న అభిమా నంతో నిరంతరం కళాశాలకు వచ్చి తనకు వచ్చిన అవార్డులతో తన ఆనందాన్ని అధ్యాపకులతో పంచుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కోర్ గ్రూప్ లో కూడా విద్యార్థులకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్లేస్మెంట్స్ లో కూడా కోర్ గ్రూప్ విద్యా ర్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.

# విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచిన నల్లజర్ల మండల జనసైనికులువీర మహిళలు..

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు , నియోజవర్గ జన సేన నాయకులు దొడ్డిగర్ల సువర్ణరాజు పిలుపుమేరకు జనసైనికులు అందరూ కలిసికట్టుగా విజయవాడ వరద బాధితులకు సహాయార్థం కింద 1,65,000 రూపాయలును స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకటరాజుకు నగదు మొత్తాన్ని జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడసాని బాపిరాజుఆధ్వర్యంలోఅందించామని కవులూరుసత్తిబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆవపాడు సర్పంచ్ అచ్చుత సత్యనారాయణ, జనసేన నాయకులు రుద్ర శ్రీను, సూర్నిడి కిషోర్, రమేష్, కంది ఈశ్వర్, వరుణ్, హరిబాబు, నల్లజర్ల సత్య, దుబచర్ల సత్య, తేజ,ఘటవారిగూడెం కిషోర్, వీరమహిళలు తలారిసౌజన్య, సెంథిల్ కుమారి పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. అనంతరం మద్దిపాటి వెంకటరాజు వరద బాధితులకు అండగానిలిచిన స్థానిక నల్లజర్ల మండల జనసేన శ్రేణులను అభినందించారు




# ఈనెల16, 17 తేదీల్లో ఎర్నాగుడెంలో ఉచిత వైద్య శిబిరం తెలుగుదేశం నాయకుడు పెనుమత్స సుబ్బరాజు సౌజన్యంతో


**అక్షర విజేత, దేవరపల్లి** దేవరపల్లి మండల పరిసర ప్రాంత ప్రజలకు పెన్మెత్స సుబ్బరాజు ఆధ్వర్యంలోకీ?శే? తాతయ్య ఉచిత మెగా వైద్య శిబిరం 16,17 సోమ, మంగళ వారములో దేవరపల్లి మండలం ఎర్నాగుడెం హైవే పక్కనున్నఆర్.కన్వెన్షన్కళ్యాణమండపము ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పెనుమత్స సుబ్బరాజు తెలిపారు.ఈ మెడికల్ క్యాంపునకు రాజమహేంద్రవరం జిఎస్ఎల్ హాస్పటల్స్ డాక్టర్లు ఆధ్వర్యంలోఅన్ని వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వబడును.ఈ స్కానింగ్ సదుపాయం కలదు.క్యాన్సర్ వ్యాధులకు నిర్ధారణ పరీక్షలు చేయబడును.బ్లడ్ డొనేషన్ ఇచ్చేవారు శిబిరం వద్ద ఇవ్వవచ్చును.ఈ మెడికల్ క్యాంపునకు రావడానికి యర్నగూడెం బస్టాండ్ నుండిఆటోలు ఏర్పాటు చేయబడినవి.మెడికల్ క్యాంపు పెన్మెత్ససుబ్బరాజు,కీర్తిాజన్యంతో నిర్వహిస్తున్నారు దేవరపల్లి మండలంలోని పరిసర ప్రాంతాల ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు.



# కృష్ణం పాలెం లో అధ్వానంగా డ్రైనేజీ అవస్థలు పడుతున్న ప్రజలు . విద్యార్థులు

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం కృష్ణం పాలెం గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా తయారయింది. ఒకపక్క వర్షాలు. మరోపక్క జ్వరాలతో బాధపడుతున్నాం అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పిన అటువైపు కన్నెత్తి చూడడం లేదంటూ స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీలో పూడిక తీయక పోవడంతో ఆ మురుగునీరు. వర్షపు నీరు రోడ్లపై నుండి ప్రవహిస్తుంది ఇదే మార్గంలో మండల పరిషత్ యుపి స్కూల్ ఉంది స్కూలుకు వెళ్లే విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతూ బడికి వెళుతున్నారు. గ్రామాల్లో వైరల్ ఫీవర్స్ అధికంగా ఉన్న కనీసం అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదంటూ స్థానికులు భయాందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.





# ఆర్టీసీ బస్సు ఢీకొని మోటారుసైక్లిస్టుకు తీవ్ర గాయాలు అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలింపు

**అక్షర విజేత, దేవరపల్లి**
దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం సమీపంలో ఏలూరు నుండి రాజమహేంద్రవరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న మోటార్ సైక్లిస్ట్ ఢీకొన్న సంఘటనలో మోటార్ సైక్లిస్ట్ గాడి వెంకట శ్రీను 28 తలకు తీవ్ర గాయాలు అయ్యాయి బలమైన గాయాలతో ఆపస్మారక స్థితిలో ఉన్న శ్రీను ను పెన్మత్స సుబ్బరాజు ఉచిత అంబులెన్స్ నందు చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రయివేట్ హాస్పిటల్ కు తరలించారు




# ప్రత్తిపాటి నారాయణమ్మ భౌతిక కాయానికి నివాళ్ళు భాష్యం స్కూల్స్ డైరెక్టర్ భాష్యం రామకృష్ణ.....







**అక్షర విజేత చిలకలూరిపేట** పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్ ప్రత్తిపాటి నారాయణమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు...!!

# పత్తిపాటి నివాసం వద్ద ప్రత్తిపాటి నారాయణమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు







**అక్షర విజేత చిలకలూరిపేట**
ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ భౌతికాయనికి ప్రతిపాటి పుల్లారావు నివాసం వద్ద ఉంచి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, పత్తిపాటి వెంకట కుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు..

# నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

# కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

# నిర్వాసితుల వసతి సౌకర్యాలు పై తనిఖీ







**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంకొవ్వూరు మండలం మద్దూరులంకలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, నీటి ప్రవాహానికి పాడైన చెరువు పరిశీలించి అనంతరం మద్దూరు గ్రామంలో తుఫాన్ కారణంగా ఇళ్ళు నీటమునిగిన నిర్వాసితులకు స్థానిక హై స్కూల్ లో వారికి కేటాయించిన వసతి, సౌకర్యాలు, ఆరోగ్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారికోసం సిద్ధం చేసిన భోజన సదుపాయాలు తనిఖీ చేసిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు నష్టపోయిన నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టుమెన్ కమిటీ సభ్యులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు.

# అశ్రునయనాల మధ్య ప్రత్తిపాటి మాతృమూర్తి అంతిమయాత్ర, అంత్యక్రియలు

## నారాయణమ్మ పార్థివదేహానికి ప్రజాప్రతినిధులు, అధికారుల ఘన నివాళులు

**అక్షర విజేత చిలకలూరిపేట**
మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి నారాయణమ్మ అంత్యక్రియలు గురువారం ఉద్విగ్న వాతావరణంలో ముగిశాయి. అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర నిర్వహించారు. చిలకలూరిపేటలోని నివాసం నుంచి గణపవరం ఎల్.సి.టి. కంపెనీ వరకు అంతిమయాత్ర సాగింది. నారాయణమ్మకు కడసారి వీడ్కోలు పలికేందుకు తెలుగుదేశం పార్టీతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు తరలివచ్చారు. తల్లి మృతదేహానికి చివరి స్నానం చేయించే సందర్భంలో భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కన్నీటిపర్యంతమయ్యారు. అనంతరం దారిపొడవునా ఆమె భౌతిక కాయంపై పుష్పాలుంచి నివాళులర్పించారు. ఎల్.సి.టి. కంపెనీ ప్రాంగణంలో కుమారుడు ప్రత్తిపాటి పుల్లారావు దహన సంస్కారాలు చేశారు. అంతిమయాత్రతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నారాయణమ్మ పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు.



# నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేసిన

# గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

**అక్షర విజేత, దేవరపల్లి** విజయవాడ లో వరద బాధితులకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పిలుపుతో వరద బాధితులకు సహాయం చేసిన గోపాలపురం నియోజకవర్గం ప్రజానీకానికి పేరు పేరు నా పాదాభివందనలు తెలియజేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజునల్లజర్ల  పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ. గోపాలపురం నియోజకవర్గంలోని ప్రజలు ఇచ్చిన స్ఫూర్తి దేశానికి, రాష్ట్రానికి మార్గదర్శం కావాలని ఎమ్మెల్యే మద్దిపాటీ వెంకటరాజు కోరారు. నియోజకవర్గానికి. కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రతిపాటి నారాయణమ్మ కు నివాళులర్పిస్తున్న నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద్ బాబు



**చిలకలూరిపేట** ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి భౌతికాయానికి నివాళు లర్పించిన నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద్ బాబు...

## టిడిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేశం నాయకులు



**అక్షర విజేత, దేవరపల్లి**
గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం సిహెచ్ పోతేపల్లి గ్రామంలో, తెలుగుదేశం పార్టీ కార్యకర్త  నిట్ట మరియమ్మ ఇటీవల, ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలిమృతి చెందారు, వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.

## మృతుడు కుటుంబానికి పార్ద్ ఇండియా రైస్ బ్యాగ్ వితరణ



**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గదేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామానికి చెందిన తానుకొండ చరణ్ ఇటీవల బైక్ ప్రమాదంలో మృతి చెందారు తమ కుటుంబానికి తమ వంతు బాధ్యతగా పా ర్ద్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గురువారం చరణ్ కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు 25 కేజీ ల బియ్యం బస్తా కుటుంబ సభ్యులకు అందజేశారు.పార్ద్ ఇండియా వ్యవస్థాపకులు బివిస్వామి చరణ్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారుమృతుడు కుటుంబానికి పా ర్ద్ ఇండియా రైస్ బ్యాగ్ వితరణ.

## వెలుగు జనరల్ బాడీ సమైక్య కార్యక్రమం

**రామసముద్రం. సెప్టెంబర్ 12 అక్షర విజేత.** రామసముద్రం మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం నందు ఏపీఎం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వెలుగు సర్వసభ్య సమావేశం గ్రామ సమైక్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్రాలు డ్వాక్రా మహిళలు పొదుపు సంఘాల లీటర్లు పాల్గొన్నారు. వారికి వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. పొదుపు సంఘాల ఖాతాలో నుంచి డబ్బులు ఎలా తీసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా ఎలా సులభమైన రీతిలో చెల్లించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్రహ్మణ్యం, సీసీ కృష్ణప్ప, డ్వాక్రా మహిళలు దగ్గరలో పాల్గొన్నారు.



# జగన్ వార్నింగ్ కి టిడిపి బెదిరేదే లే.మళ్లీ

## నువ్వు సీఎం అవ్వడం నీ భ్రమ మాత్రమే

### వైసీపీ నాయకులు అరెస్టులు అక్రమ అరెస్టులు కావు సక్రమ అరెస్టులే గునుపే భరత్ హెచ్చరిక

అక్షర విజేత ,గోకవరం.
బుధవారం గుంటూరు జైల్లో మాజీ ఎంపీ నందిగం సురేష్ ని మాజీ సీఎం జగన్ పరమర్శించి అనంతరం ప్రభుత్వంపై బురద చల్లాడు. జగన్ అధికారంలోకి వచ్చాక ఇదే జైల్లో టిడిపి వారు ఉంటారని ప్రభుత్వానికి వార్నింగ్ ఇవ్వడం చూస్తూ ఉంటే చంద్రబాబు అంటే జగన్ కి ఎంత భయమో అర్థం అవుతుంది. మళ్లీ నువ్వు సీఎం అయి రాష్ట్రాన్ని ఉద్ధరించడం కోసం తర్వాత చూద్దరి ముందు నీ పార్టీ నాయకులు పార్టీ మారకుండా కాసుకో ప్రజలకు నీ నిజస్వరూపం తెలిసిపోయింది. ఇక ఈ జన్మలో ఏపీ ప్రజల నిన్ను నమ్మరు. వరదల్లో మునిగిపోయిన బాధితులకు కనీసం పులిహోర పొట్లం కూడా నువ్వు ఇవ్వలేదు సరి కదా, వారిని పరామర్శించడానికి కూడా నీకు టైం లేదు. నందిగామ సురేష్ గొప్ప స్వతంత్ర సమరయోధుడి లాగా పలకరించడానికి వెళ్లావు. నదికి, కాలువకు తేడా తెలియని నువ్వు మా ఖర్మకాలి మాజీ (సీఎం) అయ్యావు. ముంపుకి గురైన ప్రజలు చంద్రబాబుని దేవుడుల కొలుస్తూ ఉంటే రాష్ట్రానికి నువ్వు సైతాన్ల దాపరించావు. 60 మంది చనిపోయారని బాధితులను పట్టించుకోవడంలేదని బురద రాజకీయం చేస్తున్నావు. నీ కార్యకర్తలు,నువ్వు చేసిన పాపాలకు నువ్వుశిక్ష వేయకుండా ప్రోత్సహించి రాష్ట్రాన్ని రావన కాష్టం చేశావు. 2029 ఎన్నికల్లో మాకు సింగిల్ డిజిట్ అంటున్నావు అసలు అప్పటివరకు నీ పార్టీ ఉంటుందో ఊడిపోతుందో తెలియదు. ఇదే జైల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు ఉంటారని హెచ్చరించావు తరువాత అదే జైల్లో నువ్వు నీ కార్యకర్తలు ఉంటారన్న లాజిక్ ఎలా మిస్ అయ్యావు జగన్ రెడ్డి. ఒకపక్క నన్ను నా కార్యకర్తలను చంద్రబాబు ఎన్ని మాటలు అన్నా సరే ఓర్చుకున్నానని అంటున్నావ్ చంద్రబాబుని, అచ్చన్నాయుని, పట్టాభిని, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలను జైలుకు పంపి ఊస కోత కోసి ఈరోజు నీతులు చెప్పి రాష్ట్ర ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తున్నావు ఒక ప్రక్క అసెంబ్లీకి వెళ్లడానికి భయపడతావు . అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా కావాలంటావు.మరో ప్రక్క రాష్ట్రంలో పగలు, ప్రతీకారాలు జరుగుతున్నాయి రాష్ట్రపతి పాలన పెట్టాలని మతిభ్రమించి మాట్లాడుతున్నావు. నీకు బుర్ర పని చేస్తా లేదు. అసెంబ్లీకి వెళ్లడానికే నీకు భయం నువ్వు సై అంటే టిడిపి కూడా సయ్యేనని రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ హెచ్చరించాడు.



# వామ్మో మహా డేంజర్ -తీవ్రంగా దెబ్బతిన్న కల్వర్టు

## రోడ్డుకు గుంత... ప్రయాణనికి చింత





**-అవస్థలు పడుతున్న ప్రజలు**

**-ప్రమాదాలకు గురవుతున్న వాహనచోదకులు**

**-పట్టించుకోని అధికారులు**

**-కొత్తగా నిర్మించిన రోడ్లు కొద్ది రోజులకే డ్యామేజ్**

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి
అనంతపురం జిల్లా రాయదుర్గం మండలంలోని వద్రవన్నూర్ గ్రామ సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురైన విషయం తెలిసిందే. దీనివల్ల వాహనాల రాకపోకల కు ఇబ్బందులు కలిగాయి. వద్రవనూరు రహదారి గుంతల మయంగా తయారు కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సక్రమంగా రవాణా సౌకర్యం లేకపోవడంతో. వాహనదారులు,ప్రజలు ఆటోవాలాలు, ఇతర వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఎలాంటి ప్రమాదాలు జరగకమునుపే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి ప్రజలు కోరుతున్నారు..ఈ రహదారి పై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చే విధంగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలని .స్థానికులు తెలిపారు. కాల్వ వద్ద ఉన్న కల్వర్టు, గుంతల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్న ప్రజలు.ఒకవేళ అనుకోని సంఘటన వల్ల ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. అని తెలిపారు ఆర్ అండ్ బి అధికారుల స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుపాఠశాలకు వెళ్లాలంటే పిల్లలు నరకయాతన పడుతున్నారు. గతంలో రోడ్డును బాగుచేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతినిచ్చినా ఫలితం లేకపోయింది. ప్రజలు తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామానికి వెళ్లే కల్వర్టు బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కరకవలస బీటీ రోడ్డుకు తక్షణమే మరమ్మత్తులు జరిపించాలి

అక్షర విజేత అరకులోయ
అరకులోయ కొత్తవలస కిరండల్ రైల్వే లైన్ లో జరుగుతున్న రెండో రైల్వే లైన్ నిర్మాణ పనుల వలన రైల్వే స్టేషన్ సమీపంలో బిటి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందని ఆ రోడ్డుకు తక్షణమే మరమ్మత్తులు జరిపించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి టి బాలదేవ్, మండల కార్యదర్శి గత్తుం బుజ్జి బాబు మండల తహసీల్దార్ వేణుగోపాలరావుకు గురువారం వినతి పత్రం అందజేశారు. అంతేకాకుండా ఎండపల్లి వలస గ్రామంలో ఉన్న ఏడియన్ రైల్వే కార్యాలయం చేరుకొని అక్కడ కూడా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం కార్యదర్శి పొద్దుబాలదేవ్ మాట్లాడుతూ కొత్తవలస కిరండోల్ రైల్వే లైన్ లో రెండవ లైన్ పనుల వలన కరకవలస దగ్గర బీటీ రోడ్డును సంబంధిత గుత్తేదార్ ధ్వంసం చేశారని దీనివలన గ్రామస్తులు అనేక అగచాట్లు పడుతున్నారని ఆయన వాపోయారు. ఆర్ ఎస్ ఆర్ తుమ్బత్ కంపెనీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజా రవాణాకు భంగం కలిగించే విధంగా బిటి రోడ్డును ధ్వంసం చేశారని ఆయన విచారం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ భారీ వాహనాలను, కంటైనర్లను ఇతర పెద్దపెద్ద వాహనాలను ఈ రహదారిలో తిప్పడం వలన బొండం, రేగా,రంగిణిగూడ,కరకవలస, జయంతి వలస, కొత్తవలస, కోనాపురం తదితర అనేక గ్రామాల గిరిజనులకు రవాణా అత్యంత కష్టతరంగా మారిందని ఆయన వాపోయారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ధ్వంసమైన బిటి రోడ్డుకు మరమ్మత్తులు జరిపించి గిరిజనులు పడుతున్న ఇబ్బందులకు స్వస్తి చెప్పాలని ఆగిన విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



# రామసముద్రం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటసుబ్బయ్య



రామసముద్రం.సెప్టెంబర్ 12 అక్షర విజేత. రామసముద్రం మండల నూతన ఎస్సైగా సి వెంకటసుబ్బయ్య గురువారం బాధ్యతల స్వీకరించారు. ఎస్ఐ మాట్లాడుతూ రామసముద్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.అక్రమ మద్యమ, ఇసుక,జూదం,పై ప్రత్యేక దృష్టి సాధించామని తెలిపారు. నూతన ఎస్ఐకి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. బ్రతక పూజ కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ చంద్రశేఖర్ వాయల్పాడు కి బదిలీపై వెళ్లారు.

# కొనసాగుతున్న వినాయక నిమర్జనాలు....



రామసముద్రం సెప్టెంబర్ 12 అక్షర విజేత.
రామసముద్రం మండల కేంద్రంలోని కర్నాల వీధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఆరు రోజులు పూజలు అందుకున్న గణనాథుని గురువారం నిమర్జన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు స్వామివారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి స్వామివారిని రామసముద్రం పురవీధులలో ఊరేగించి భారీ ఎత్తున బళ్లారి డ్రమ్స్ డప్పు వాయిద్యాలతో యువకులు రంగుల చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ఇంటింటి కర్పూర హారతులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రజలు భక్తుల తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు

## శెట్టిబలిజ ఉప కులాలు 50 వేలు విరాళం

## ద్వారకా తిరుమల మండల

## అధ్యక్షుడు మిడత రామకృష్ణ



అక్షర విజేత, దేవరపల్లి
విజయవాడ వరద బాధితుల సహాయార్థం. గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండల గౌడ శెట్టిబలిజ ఉప కులాల తరపున సేకరించిన 50,000 రూపాయలు మండల అధ్యక్షుడు మిడతా రామకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లంక సత్యనారాయణ చేతుల మీదుగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొట్ల సాయి, మండల బీసీ నాయకులు మటపర్తి బద్రి, జనసేన నాయకులు జుత్తిగా శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కలికిరి సైనిక్ స్కూల్లో సీటు సాధించిన ఏవియం విద్యార్థి

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, ఎస్ఆర్ పేట గ్రామానికి చెందిన అన్నం రెడ్డి వంశీ రాకేష్ తండ్రి మణిరాజ్ జాతీయ స్థాయిలో జరిగిన సైనిక్-2024 ప్రవేశపరీక్షలో 300 మార్కులకు గాను 254 మార్కులు సాధించి కలికిరి సైనిక్ స్కూల్లో సీటు సాధించాడు. వంశీ రాకేష్ కోటనందూరు గ్రామంలో ఉన్న ఏవీఎం కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుని జాతీయ స్థాయిలో నిర్వహించే సైనిక్ ,ఆర్ ఎం ఎస్, నవోదయలో సీటు సాధించాడు. సీటు సాధించిన వంశీ రాకేష్ ను, కోచింగ్ ఇచ్చిన ఏవీఎం సంస్థ అధినేత అల్లు విష్ణుమూర్తిని విద్యార్థి యొక్క తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా ఏవీఎం కోచింగ్ సెంటర్ అధినేత అల్లు విష్ణుమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహించే సైనిక్, ఆర్ ఎం ఎస్, మరియు నవోదయ పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడంలో ముందంజలో ఉంటుందని ఈ సంవత్సరం నవోదయలో 6 సీట్లు, సైనిక్ లో రెండు సీట్లు సాధించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఏవీఎం కోచింగ్ సెంటర్లో అన్ని పోటీ పరీక్షల శిక్షణ కొరకు జాయిన్ చేసి సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. సీటు సాధించిన వంశీ రాకేష్ ను అభినందిస్తూ ఈ విద్యార్థి ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సైనిక్ స్కూల్లో చదివిన తర్వాత ఉన్నత చదువులు నేషనల్ డిఫెన్స్ అకాడమీ లో కొనసాగుతుందని వివరించారు. ఇటువంటి అవకాశాలు విద్యార్థులు ఉపయోగించుకొని ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ త్రివిధ దళాల్లో క్యాడర్ 1 ఉద్యోగాలు సాధించవచ్చని తెలియజేశారు.




# మేకలు,కోడిపుంజుల దొంగలు అరెస్ట్


**అక్షర విజేత, విస్సన్నపేట**
విస్సన్నపేట పరిసర ప్రాంతాలలో మేకలు కోడిపుంజులు దొంగలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకొని గురువారం అరెస్ట్ చేశారు.తిరువూరు నియోజకవర్గ పరిధిలోని ఏ కొండూరు మండలం కంభంపాడు కు చెందిన షేక్ సుభాని, తిరువూరు చెందిన షేక్ హర్షద్ విస్సన్నపేట చెందిన షేక్ సుభాని లను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచామని తిరువూరు సి. ఐ గిరిబాబు తెలిపారుఒక బైక్, రూ.1.8 లక్షల విలువ చేసే ఆరు మేకలు,,ఆరు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.ఈ కేసును ఛేదించిన విస్సన్నపేట ఎస్ఐ పి. రామకృష్ణ మరియు సిబ్బందిని సి.ఐ అభినందించారు.



# వరద బాధితుల సహాయార్థం ఆంధ్రా సుగర్స్ వారి విరాళం రూ.2 కోట్లు

## రాష్ట్ర ముఖ్యమంత్రి కి రెండు కోట్ల రూపాయలు విరాళం

**అక్షర విజేత, దేవరపల్లి**
విజయవాడ వరద బాధితుల సహాయార్థం ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ సంస్థ వారు రాష్ట్ర ముఖ్యమంత్రిసహాయ నిధికి 2 కోట్ల రూపాయల విరాళం అందజేశారు. సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుత రామయ్య గురువారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ని అమరావతిలో కలసి 2 కోట్ల రూపాయల చెక్కునుఅందించారు. సంస్థ గతవారం తమవంతు సాయంగా వరద బాధితుల సహాయార్థం 10,000 ఆహార పొట్లాలను పంపిణీ చేయడం జరిగింది.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి చెక్కును అందిస్తున్న ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుత రామయ్య



# అరకులోయలో ఆకట్టుకుంటున్న గణపతి మండపాలు

**అక్షర విజేత అరకులోయ**
అరకులోయ వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగా పర్యాటక కేంద్రమైన అరకలోయ పట్టణంలో వివిధ కమిటీలు ఏర్పాటు చేసిన గణపతి మండపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అరకులోయ పట్టణంలో పెద్ద సంఖ్యలో గణపతి మండపాలు వెలిశాయి.అయితే వీటిలో ప్రధానంగా అరకులోయ వాలీబాల్ గ్రౌండ్,కొండవీధి,జడ్పీ కాలనీ, ఎస్బిఐ రహదారి,గవర్నమెంట్ స్కూల్ సమీపంలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయక మండపం భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. ఈ మండపాలను దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. కాగా మండపాల వద్ద పోలీస్ శాఖ నిబంధనలకు అనుగుణంగా కమిటీ నిర్వాహకులు రాత్రి 10 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణనాధుని దర్శనం చేసుకుంటున్న భక్తజనులు మండపాల వద్ద వినోద కార్యక్రమాలను కూడా తిలకించి ఆనందా అనుభూతులకు లోనుఅవుతున్నారు.కాగా కొండవీదిలో కొలువైన గణనాథుని విగ్రహానికి ఈనెల 16వ తేదీన ఘనంగా నిమజ్జనోచ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బ్లాక్ రెబల్ యూత్ కమిటీ కొండపల్లి గిరి, హారిపాక శ్రీనివాస్,ఎల్లారావు, అంటిపర్తి నవీన్ ఇతర సభ్యులు తెలిపారు.నిమజ్జనోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



# నిస్వార్థ ప్రజా సేవకురాలు తోట ఎమ్మెల్యే అంజిబాబు

## - టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతా రామలక్ష్మీ..

**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి పుట్టినరోజు పురస్కరించుకొని పలుసేవా కార్యక్రమాలు ఎన్డీఏ కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా భీమవరం పట్టణంలోని బధిరల పాఠశాలలోని చెవిటి మూగ విద్యార్థిని విద్యార్థులకు పళ్ళు తినుబండారాలు దుప్పట్లు పంపిణీ చేసిన అనంతరం భీమవరం పాతబస్టాండ్ అన్నా క్యాంటీన్ వద్ద భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి జన్మదినోత్సవ కేక్ కటింగ్ చేసి పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.ఈసందర్భంగా అంజి బాబు మాట్లాడుతూ ఉన్నత కుటుంబాన్ని నుంచి వచ్చిన తోట సీతారామలక్ష్మి కులమతాలకు అతీతంగా నీతి నిజాయితీలతో నిస్వార్థ ప్రజాసేవ పరురాలని సీతారామలక్ష్మి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ సీతారామలక్ష్మికి అంది వచ్చిన అన్ని పదవులను సమర్ధవంతంగా నిర్వహించి టిడిపి అగ్ర నాయకురాలిగా ఎదిగారని వారి జన్మదిన పురస్కరించుకొని బదిరల పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు, పళ్ళు తినుబండారాలు పంపిణీ చేసిన అనంతరం టిడిపి కృష్ణ బలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు ఘంటా త్రిమూర్తుల ఆధ్వర్యంలో పట్టణంలోని మూడు అన్నా క్యాంటీన్లలలో పేదలకు ఉచితంగా ఆహార పదార్థాలు అందించడం అభినందనీయమన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తోట సీతారామలక్ష్మి భీమవరం మున్సిపల్ చైర్ పర్సన్ గాను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలుగా రాజ్యసభ సభ్యురాలుగా నర్సాపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలుగా భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలుగా నీతి నిజాయితీలతో సమర్థవంతంగా పనిచేశారని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జనసేన పట్టణ అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి చనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ సీతారామలక్ష్మి ఎన్డీఏ కూటమి నాయకురాలుగా ఇటీవల జరిగిన ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి విశేషకృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు టిడిపి రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మేరగాని నారాయణమ్మ వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృధ్విశంకర్ టిడిపి నాయకులు వీరవల్లి చంద్రశేఖర్ గనిరెడ్డి త్రినాథ్ మెంటే గోపి ఎద్దు యేసుపాదం మైలాబత్తుల ఐసాక్ బాబు పామర్తి వెంకటరామయ్య గంటా త్రిమూర్తులు కోళ్ల నాగబాబు మద్దుల రాము మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా గంధం రాధ చెల్లబోయిన గోవింద్ నేదునూరి గంగాధర్ తిలక్ దొంగ వెంకటేశ్వరరావు అంగర వెంకటేశ్వరరావు కడలి వాసు చింత కనకయ్య వీరమల్లు వెంకటరమణ బొల్లా రాంబాబు పొట్రు రాంబాబు బొక్క శ్రీనివాస్ అనపర్తి కృష్ణప్రసాద్ తుమ్మిడి సుబ్బారావు వజ్జిపర్తి గురుమూర్తి మాచవరపు ప్రసాద్ కోరిపల్లి శ్రీనివాస్ చోడిశెట్టి నారాయణస్వామి ఎన్డీఏ కూటమి గ్రామ వార్డు అధ్యక్ష కార్యదర్శులు టిడిపి అనుబంధ అనుబంధ సంస్థల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# నియోజకవర్గ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి.....

## సీఎం చంద్రబాబు నాయుడు ను కోరిన ఎమ్మెల్యే దివ్య





**అక్షర విజేత కోటనందూరు.**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తుని నియోజకవర్గంలో జరిగిన నష్టాలపై తుని ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రాధమిక నివేదిక అందజేసారు.తీవ్రంగా నష్టపోయిన నియోజకవర్గం పునర్నిర్మాణ పనులకు భారీ నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు.తాండవా నది వరదలకు నదీ పరివాహక ప్రాంతంలోని సాగునీటి వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని సీఎంకు వివరించిన ఎమ్మెల్యే యనమల దివ్య గ్రోయన్ల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.తుని పట్టణ పరిధిలో తాండవ నదికి రక్షణ కట్టడాల ఆవశ్యకతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళిన దివ్య ఇందు కోసం ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు.అలాగే తరుచూ ముంపు బారిన పడుతున్న పెరుమాళ్ళపురం పంచాయితీలో శాశ్వత పథకాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వర్షాలకు వరి,పత్తి పంటలు బాగా దెబ్బతిన్నందున రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్యమంత్రిని కోరారు.

# టిడిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి









**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో అరికిరేవుల, కాపవరం, కొవ్వూరు, పెద్దేవం, మలకపల్లి పలు గ్రామాల్లో గురువారం నాడు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే వెంట టుమెన్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు. ఉన్నారు.

# కూటమి సమిష్టిగా సమన్వయముతో పనిచేయాలి.........

## వరద నష్టముపై అంచనా వెయ్యాలి....

**అక్షర విజేత కోటనందూరు.**
మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఎమ్మెల్యే యనమల దివ్య లతో వేర్వేరుగా తేటగుంట టిడిపి కార్యాలయం వద్ద సమావేశమైయ్యారు.యనమలతో భేటీ అయిన జనసేన నేత రాజాఅశోక్ బాబు రాజకీయ అంశాలపై చర్చించారు.కూటమి సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని ఉభయ నేతలు ఆకాంక్ష వ్యక్తంచేశారు. అనంతరం ఎమ్మెల్యే యనమల దివ్యతో సమావేశమైన రాజా అశోక్ బాబు తాండవ పంపా వరదల వల్ల సంభవించిన నష్టాలపై చర్చించారు.అలాగే నియోజకవర్గ అభివృద్ధిఅంశాలపై కూడ చర్చించారు.





# గొప్ప నాయకుడిని కోల్పోయాం.....

## సీతారాం మరణం విచారకరం

**అక్షర విజేత అరకులోయ.**
అరకులోయ పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే ఓ గొప్ప మహానాయకుడిని కోల్పోయామని సీతారాం ఏచూరి మరణం విచారకరమని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేంద్ర,సిపిఎం మండలనాయకులు పొద్దుబాలదేవ్ అన్నారు. గురువారం వారు స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో సీతారాం ఏచూరి మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.పేదల పెన్నిధిగా సామాన్య ప్రజానీకం పాలిట ఆపద్బాంధవుగా ఉన్న సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకే కాకుండా సామాన్య పేద మధ్యతరగతి ప్రజానీకానికి తీరని లోటని వారన్నారు.ఎటువంటి పదవులను ఆశించకుండా ప్రజాక్షేమమే పరమావధిగా భావించి పనిచేస్తూ వచ్చారని సిపిఎం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటాలు సాగిస్తూ ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం ఆయన పని చేశారని వారు స్పష్టం చేశారు.సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకే కాకుండా సామాన్య పేద మధ్యతరగతి ప్రజానీకానికి కూడా తీరని లోటు వారన్నారు.



# కుష్టు వ్యాధి వ్యాప్తి నివారణ పై అవగాహన పెంచుకోవాలి



**రామసముద్రం.సెప్టెంబర్12 అక్షర విజేత.**
మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ తిరుమలరెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాలలో మరియు గ్రామంలో కుష్టు వ్యాధి వ్యాప్తి,నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డి ఎం పి ఓ శ్రీనివాసులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారు నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు.మెరుగైన వైద్యం తీసుకుంటే వ్యాధి తొందరగా నయం అవుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఉమాదేవి,ఏఎన్ఎంగీతారాణి,లు ఆశ వర్కర్లు లక్ష్మిదేవి భానుప్రియ, గౌతమి పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం



రామసముద్రం.సెప్టెంబర్ 12 అక్షర విజేత.రామసముద్రం మండలం చెంబకూరు గ్రామం దిన్ని మీద హరిజనవాడలో నివాసం ఉంటున్న ఎం. అరుణ (25) వివాహిత గురువారం కుటుంబ కలహాలతో ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చెంబకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం 108అంబులెన్స్ సిబ్బంది మదనపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# వరద సహాయక చర్యల్లో మంత్రి నారాయణతో పాటు పాల్గొన్న కొలికపూడి





**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

విజయవాడ రూరల్ పరిధిలోని అంబాపురం గ్రామంలో మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణతో కలిసి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గురువారం పర్యటించారు. గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరద నీరుని దాదాపుగా పంపించే చివరి దశలో ఉన్నామని,అక్కడక్కడ ఉన్న నీటిని కూడా మోటార్ల ద్వారా తొలగిస్తూ బుడమేరులోకి నీటిని పంపిస్తున్నామని అన్నారు.ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న నిత్యవసర వస్తువులు బాధితులకు చేరుతున్నాయా లేవో అని మంత్రి నారాయణతో కలిసి బాధితులను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంత అర్హులైన వరద ముప్పు బాధితులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే విధంగా మంత్రి తో కలిసి ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించారు.

# అమరజీవి,కమ్యూనిస్టు పోరాటయోధుడు సీతారాం ఏచూరిసీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దేశానికి తీరనిలోటని మన దేశంలోని కమ్యూనిస్టు అభిమానులకు పేద ప్రజలకు కార్మికులు కష్టజీవులకు తీవ్రమైన దిగ్భ్రాంతికి గురిచేసిందని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. గురువారం సీపీఐ కార్యాలయంలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ ఆయన మరణ వార్త తెలిసిన కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ఎర్రజెండా అభిమానులు అందరూ కూడా శోక తప్త హృదయాలతో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారన్నారు. దేశం ఒక ఆదర్శప్రాయుడిని సమ సమాజ వ్యవస్థ కోసం పాటుపడే నిఖార్సైన కమ్యూనిస్టుని కోల్పోయిందని, ప్రస్తుతం దేశంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, నిరంకుశ, ప్రైవేటీకరణ, కార్పొరేటీ కిరణ విధానాలు పట్ల తీవ్రంగా వ్యతిరేకించే మంచి మనిషిని కోల్పోయామని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ , ప్రజాస్వామ్య పరిరక్షణ, కమ్యూనిస్టు ఆశయాల సాధన కొరకు పాటుపడే సీతారాం ఏచూరి ఆశయాలు కొనసాగించుటకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని ఆయన కోరారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, నాయకులు పర్వదినేని లక్షాధికారి, తన్నీరు వెంకటేశ్వర్లు, బొంత భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

**అక్షర విజేత చిలకలూరిపేట**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆ దేశాలు మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారం తో ( దిశ ) చైల్డ్ ఫండ్ ఇండియా -లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మీకు తెలుసా అనే కార్యక్రమం ద్వారా చిలకలూరిపేట మండల కేంద్రం డి ఆర్ యన్ , యస్ సి వి ఎస్ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు మీకు తెలుసా ? అనే కార్యక్రమం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమలో జోనల్ సూపర్వైజర్ బి నాగేశ్వరరావు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని ఇది కేవలం సురక్షితం కానీ లైంగిక సంబంధాలు వలన కలుషితమైన సూదులు సిరంజీ వలన కలుషితమైన రక్తమార్పిడి వలన మరియు హెచ్ఐవితో ఉన్నటువంటి తల్లి నుండి పుట్టబోయో బిడ్డకు వస్తుందని ప్రతి ఒక్కరు హెచ్ఐవి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు తరువాత క్లస్టర్ లింక్ వర్కర్ యం మెర్సీ ఫ్లారెన్స్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వారి పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని వారికి మనోధైర్యం కలిగించాలని అదేవిధంగా నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏ బి సి వ్యూహం అనుసరించాలని సూచించారు హెచ్ఐవి ఎయిడ్స్ పై ఏమైనా సందేహాలు సలహాలు కొరకు 1097 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించవలసినదిగా తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత వైస్ ప్రిన్సిపల్ పి ఉదయ్ కుమార్ సిబ్బంది కె మస్తాన్ వలీ కె కృష్ణకుమార్ పాల్గొన్నారు. అనంతరం సి ఎల్ డబ్ల్యు మెర్సీ హెచ్ఐవి ఎయిడ్స్ పై కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది



## పత్తిపాటి నారాయణమ్మకు నివాళులర్పించిన రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యులు పరిటాల సునీత



**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తల్లి ప్రత్తిపాటి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించిన రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు పరిటాల సునితమ్మ.

## ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యపీఠం ప్రధానోపాధ్యాయుల సమావేశం

**అక్షర విజేత చిలకలూరిపేట**

విద్యాపీఠం(దూరవిద్య) ద్వారా10 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్ల స్పెషల్ డ్రైవ్ లో భాగం గా ఈ రోజు మండల విద్యా శాఖాధికారి కార్యాలయంలో మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది అని ఎం ఈ ఓ కె లక్ష్మీ ఒక ప్రకటన లోతెలియజేసినారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ10 వ తరగతి లో చేరటానికి14 సంవత్సరములు నిండి ఉండాలని, ఇంటర్ లో చేరటానికి 10 వ తరగతి లో పాసై ఉండటం తో పాటు 15 సంవత్సరం లు నిండి ఉండాలని పేర్కొన్నారు. ఎం ఈ ఓ 2 వి.వి రత్నకళ మాట్లాడుతూ మీ మీ పాఠశాలలో చైల్డ్ ఇన్ఫో డ్రాప్ బాక్స్ లో ఉన్నవారు, చదువు మధ్యలో ఆపివేసిన వారు , అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఆశా వర్కర్లను గుర్తించి ఈ అడ్మిషన్లు చేసుకోవాలి అని తెలియ జేశారు. అర్హత గల అభ్యర్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 15 లోపు అడ్మిషన్లు పొందవచ్చు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎస్ ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఏ ఐ కోఆర్డినేటర్ ఉప్పలపాటి వేంకటేశ్వర రావు ,వివిధ పాఠశాలలంద ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది మరియు ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మారెమ్మ దేవి వన మహెూత్సవ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోమహెూత్సవంలో భాగంగా భక్తాదులకు ఆలయ కమిటీ పెద్దలు భక్తిశ్రద్ధలతో గురువారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారమ్మ దేవి అమ్మవారు సిడి మహెూత్సవానికి ముందు రోజున బి టి పి రోడ్డు శ్రీ బైలాంజనేయ స్వామి దేవాలయం వెనకాల ఉన్న అమ్మవారి పౌలి లో కొలువు తీరడం చారిత్రాత్మకంగా వస్తున్న ఆచరమన్నారు. అంతరం బుధవారం రాత్రి నుంచి ఊరేగించారు అమ్మవారు దేవాలయానికి చేరుకొని సిడి మాను మహెూత్సవాన్ని జరుపుకున్నారు కోటవీధిలో వెలిసిన శ్రీ మారమ్మ దేవి సిడి మాను మహెూత్సవం. అనంతరం ఊరేగింపులు, సిడి మాను మహెూత్సవములో అమ్మవారికి ఎటువంటి దిష్టి తగలకుండా కౌలు దీరిన ప్రదేశాన్ని శాంతి కలగాలని శాంతి పూజ నిర్వహిస్తున్నామన్నారు. గురువారం ఆలయ కమిటీ వారు, వాల్మీకి సంఘం నాయకులు, ఆలయ వర్కింగ్ కమిటీ సేవాసమితి, భక్తాదులు కలిసి తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పూజారి బొమ్మయ్య అమ్మవారికి ప్రత్యేక అలంకరణగా గావించి పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం కుల పెద్దలు , ఆలయ కమిటీ, వర్కింగ్ సేసభ్యులు వందలాది భక్తాదులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, భోజనాలు ఏర్పాట్లు చేశారు . ఈ కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ సభ్యులు కావలి రవి, నాగయ్య, ఖైదీ వెంకటేశు, ప్రముఖ ఆర్టిస్టు మారెన్న,రాజు, సురేష్, రమేష్, కుంటూ తిప్పేస్వామి, గిడ్డ పాండు, గోవిందు, కాటన్ పవన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. వందలాది మంది ప్రజలు అమ్మవారి తీర్థప్రదాయ స్వీకరించి అమ్మవారు ఆశీస్సులు పొందారు.

